


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

గురువారం 9-1-2025 పేజీలు 9

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


# ఏపీతో భుజం.. భుజం కలిపి నడుస్తాం



## ఆశలు..ఆశయాలకు మద్దతుగా ఉంటా...!

## -రాష్ట్రాభివృద్ధికి అండగా ఉంటా

## -నా ప్రేమాభిమానాలు చూపించే సమయమిది

## -రూ. 2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం


## : విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ

**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్**

ఏపీ ప్రజల ఆశలు...ఆశయాలకు అనుగుణంగా తన మద్దతు ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో తొలి పర్యటన సందర్భంగా విశాఖపట్నంలో దాదాపు రూ. 2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను బుధవారం వర్చువల్‌గా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. సింహాచలం సింహాద్రి నాధుని పేరు చెప్పి విశాఖ వాసుల్లో జోష్ పెంచారు. రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతా యన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని స్పష్టం చేశారు.

### దేశంలో రెండోది...

'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం మిగతా 2లో









# ప్రధాని మోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడు

## అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలన మోదీ నినాదాలు -ఒకేరోజున రూ.2,08,548 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఒక రికార్డ్ : విశాఖపట్నం ప్రజావేదిక బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడని, మోదీ దేశానికే కాకుండా ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా గ్లోబల్ లీడర్‌గా ఉంటారని సీఎం చంద్ర బాబు అన్నారు. భవిష్యత్తులో ప్రధాని మోదీ స్ఫూర్తితో ముందుకెళ్తామని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో రూ.2,08,548 కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీతో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభకు తరలివచ్చిన జనసందోహాన్ని ఉద్దేశించి సీఎం చంద్ర బాబు ప్రసంగించారు. 'సభకు తరలొచ్చిన ప్రజానీకాన్ని చూస్తుంటే ఎక్కడ లేని ఆనందం కలుగుతోంది. మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రోడ్ షో అదిరింది. ప్రజల్లో విశ్వాసం, నమ్మకం ఉన్న నాయకుడు ప్రధాని మోదీ. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో నిలిచిపోతుంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా రాష్ట్రంలో రూ.2,08,548 కోట్ల విలువైన పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకున్నాం. ఇటువంటి శుభదినం నా జీవితంలో మొదటి సారి జరిగింది. పుడిమడక వద్ద ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్‌లో రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. విశాఖ వాసుల చిరకాల కాంక్ష అయిన రైల్వే జోన్‌కు కూడా శంకుస్థాపన చేశాం. రైల్వే జోన్‌కు భూమి కేటాయించాలని కేంద్రం అడిగినా గత ప్రభుత్వం ఇవ్వలేదు. అధికారంలోకి రాగానే 52 ఎకరాల భూమి ఇచ్చాం. నేడు ప్రధాని ఆశీస్సులతో జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో రూ.1877 కోట్లు పెట్టుబడులతో బల్క్ డ్రగ్ పార్క్, రూ.4,593 కోట్లతో 10 ప్రాజెక్టులకు సంబంధించి రోడ్డు నిర్మాణం, విస్తరణ పనులు, రూ.2,139 కోట్లతో కృష్ణపట్నం పారిశ్రామిక పార్క్, రూ.6,028 కోట్లతో 6 రైల్వే ప్రాజెక్టులు, రూ.3,044 కోట్లతో 234.28 కి.మీ రోడ్లు, రూ.5,718 కోట్లతో 323 కి.మీ మూడు రైల్వే లైన్ పనులకు శంకుస్థాన చేసుకున్నాం.' అని అన్నారు. 'మన ప్రభుత్వం వచ్చి 7 నెలలే అయింది. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఏపీకి మోదీ మొదటి సారి వచ్చి రూ.2,08,548 కోట్ల పనులకు శంకుస్థాన, ప్రారంభోత్సవాలు చేయడంపై ధన్యవాదాలు తెలుపుతున్నా. అనునిత్యం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ప్రజలకు ప్రధాని మోదీ దగ్గరయ్యారు. మోదీపై అభిమానం ఉత్తరాదికి పరిమితం అంటున్నారు. కానీ మోదీ.. దేశం, ప్రపంచం మెచ్చే నాయకుడు. మొన్నటి ఎన్నికల్లో నరేంద్రమోదీ, నా మిత్రుడు పవన్ కళ్యాణ్, నేను కలిసి పోటీ చేశాం. రాష్ట్ర చరిత్రలో లేని విజయాన్ని ప్రజలు మాకు ఇచ్చారు. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లు వేసి 164 అసెంబ్లీ సీట్లు, 21 ఎంపీ స్థానాల్లో విజయం కట్టబెట్టారు. భవిష్యత్తులోనూ ఏపీలో ఇదే కాంబినేషన్ కొనసాగుతుంది... ప్రధానిగా మోదీ ఉంటారు. హర్యానా, మహారాష్ట్రలో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ఘన విజయం సాధించిందంటే అదీ మోదీ చరిష్మా. రాసిపెట్టుకోండి ఢిల్లీలో గెలిచేది కూడా ఎన్డీయేనే. దానికి కారణం దేశం కోసం మోదీ పని చేసిన విధానం.' అని మోదీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు.

### మోదీ నినాదాలు సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన

మోదీజీ... ప్రజల కోసం నిత్యం పోరాడే మీకు ప్రజలంతా అండగా ఉన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన అనే నినాదాలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. పీఎం కిసాన్ నిధి కింద ఏడాదికి రైతులకు రూ.6 వేలు ఇస్తున్నారు. కరోనా సమయం నుంచి ఉచిత రేషన్ ఇస్తున్నారు. మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ మిగతా 2లో

# 7 లక్షల మందికి ఉపాధి

## - ప్రధాని మోడీ ప్రారంభోత్సవాలు అసాధారణం -ప్రజల నమ్మకమే రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు -డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్



**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్ :**

ఏపీ ప్రజలు నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి అందించిన విజయం కారణంగానే రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ మైదానంలో జరిగిన మోడీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రసంగం ఆయన మాటల్లోనే...ఆయన ఒక సదుద్దేశం, ఒక సదాశయం లేకుండా ఒకరు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిచినా అది ఒక నిరర్థకమైన నడకగా చరిత్రలో నిలిచిపోతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. కానీ ఇంకొకరు ఒక సత్సంకల్పంతో, సదాశయంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరితో మమేకమై వారందరినీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మనిర్భర్ భారత్ అవుతుందని మిగతా 2లో

# రోడ్ షోలో మోదీపై పూల వాన

## విశాఖ ప్రజల అభిమానానికి పులకరించిన ప్రధాని



**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్ :**

ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం విశాఖలో భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లతో కలిసి మోదీ రోడ్ షోలో పాల్గొన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ త్రయం ఎక్కిన ప్రత్యేక వాహనం నిదానంగా ముందుకు సాగుతుండగా... ప్రజలు పూలవర్షం కురిపించారు. రోడ్డుకు ఇరువైపులా చేరిన భారీ జన సందోహం ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబులపై పూల వాన కురిపించారు. సంధ్యాసమయం వేళ సుతిమెత్తగా తాకిన పూల జడికి నేతలంతా మురిసిపోయారు. విశాఖ వాసులు చూపిన ఈ పూలాభిమానానికి నేతలు పులకరించిపోయారు. ప్రధాని మోదీ మిగతా 2లో

# 'యూనిటీమాల్'తో చేనేతకు ఊతం

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత -మాల్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన మంత్రి సవిత

**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్**

యూనిటీమాల్ నిర్మాణంతో చేనేత, హస్త కళల ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించడంతో పాటు చేనేత కళాకారులకు ఆర్థిక భరోసా లభించనుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత తెలిపారు. బుధవారం ఆమె విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియో పక్కన ఉన్న యూనిటీమాల్ కు కేటాయించిన స్థలాన్ని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణితో మంత్రి పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.172 కోట్లతో చేపడుతున్న యూనిటీమాల్ నిర్మాణ ప్లాన్ గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాలుగు అంతస్తుల్లో చేపడుతున్న యూనిటీమాల్ ను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మించాలని ఆదేశించారు. చేనేత, హస్తకళల ఉత్పత్తులు విక్రయాలు పెరిగేలా షాపులు నిర్మాణం మిగతా 2లో



# గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హౌస్ గా మారుతున్న ఏపీ

## చంద్రబాబు నేతృత్వంలో 2047 విజన్ సాకారం -పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు :విశాఖలో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్ లో మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్**





ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో 2047 విజన్ సాకారం అవుతుందని, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హౌస్ గా మారుతుందని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ డీటీఐ(డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ), ఎస్టీపీఐ(సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్-2025 కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మిట్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఏడు రంగాల్లో ఐటీ అభివృద్ధి, డీప్ టెక్నాలజీ ప్రాముఖ్యత, స్టార్టప్ ల వంటి అంశాలపై సదస్సులో చర్చించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మట్లాడుతూ.. ఏపీలో సాంకేతిక అభివృద్ధికి దిశానిర్దేశం చేయనున్న ఈ సమ్మిట్ లో పాల్గొనడం చాలా గర్వంగా ఉంది. భవిష్యత్ లో ఏపీ గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ హబ్ గా మారుతుంది. ఇన్నోవేషన్, డీప్ టెక్ నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి సాధ్యపడుతుంది. అభివృద్ధికి ఇన్నోవేషన్ చాలా ముఖ్యం. ఏఐ, రోబోటిక్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, హెల్త్ టెక్, ఎడ్యుటెక్, ఎనర్జీ స్మార్ట్ సొల్యూషన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీ రోబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. సామాజిక సమస్యల పరిష్కారానికి ఐటీ,ఎలక్ట్రానిక్స్, మిగతా 2లో

# ఏపీతో భుజం.. భుజం కలిపి నడుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీ రంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి.' అని ప్రధాని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్, మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కింజరపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, గంటా శ్రీనివాసరావు, వంశీకృష్ణ, గణబాబు, పల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా, డిజిటల్ ఇండియా, గతిశక్తి, భారత మాల వంటి ఉద్యమ కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళు_న్నారు. ఇళ్లులేని పేదలకు ఇళ్లు కట్టిస్తున్నారు. జనవరి 1న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరేలా పీఎం పసల్ బీమాను పెంచారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలను తీసుకొచ్చారు. 7 నెలల్లోనే ఇవన్నీ చేయగలిగారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదాలతో మోదీ ముందుకెళ్తున్నారు. 2014 నాటికి ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5 స్థానానికి తీసుకొచ్చారు. 2029 నాటికి 3వ స్థానానికి, 2047నాటికి ప్రపంచంలో దేశం రెండు, లేదా మొదటి స్థానంలో ఉంటుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇది మరెవరికీ సాధ్యం కాదు... ఒక్క మోదీకే సాధ్యం.' అని సీఎం తెలిపారు.

### రాష్ట్రంలో ఊపందుకున్న పెట్టుబడులు

'విభజన సమయంలో ఏపీకి న్యాయం చేయాలని కోరారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఏపీ జీవనాడి అయిన పోలవరం పనులు ఆగకుండా జరగడం కోసం 7 ముంపు మండలాలను ఏపీలో విలీనం చేస్తూ నాడు తొలి కేబినెట్ సమావేశంలోనే ఆమోదించారు. విభజన హామీల్లో భాగంగా ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ యూనివర్సిటీ, సెంట్రల్ వర్సిటీ వంటి దాదాపు 12 సంస్థలను రాష్ట్రానికి కేటాయించారు. మళ్ళీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఆక్సిజన్ ఇచ్చింది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో పెంచిన పింఛన్లు, అన్న క్యాంటీన్లు, దీపం కింద ఆడబిడ్డలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా సూపర్-6 హామీలను అమలు చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుంది. కష్టాలు, సమస్యలు ఉన్నాయి అధిగమిస్తాం. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని అందిస్తూ దేశానికి ముంబై ఏ విధంగా ఆర్థిక రాజధానిగా ఉందో, మన రాష్ట్రానికి విశాఖపట్నం కూడా ఆర్థిక రాజధాని. ఐటీ, ఫార్మా, పర్యాటక రంగాలు విశాఖలో పురోగతిలో ఉన్నాయి. ప్రధాని మోదీ అరకు కాఫీని ప్రమోట్ చేయడంతో ప్రపంచం మొత్తం మోస్ట్ బ్రాండ్‌గా తయారైంది.' అని తెలిపారు.

### మోదీజీ...మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుంటాం

'మోదీజీ...మీరు అభివృద్ధికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మేము మిమ్మల్ని ఎప్పుడూ స్ఫూర్తిగా తీసుకుంటాం. అమరావతి రాజధానికి మీరే శంకుస్థాపన చేశారు. మీ ఆశీస్సులతోనే రాజధానిని పూర్తి చేసుకుంటాం. దాన్ని మీరే ప్రారంభిస్తారు. మీరు ఒకసారి అమరావతి రావాలని కోరుతున్నాం. నదుల అనుసంధానికి కూడా మీరు ప్రాధాన్యం ఇస్తారు. పోలవరం ప్రాజెక్టును మీ నాయకత్వంలో పూర్తి చేస్తాం. మీ ఆశీస్సులతో నదుల అనుసంధానం ప్రారంభిస్తున్నాం.. మీ ఆశీస్సులతోనే పూర్తి చేస్తాం. బీపీసీఎల్ ప్రాజెక్టు అత్యంత వెనకబడిన ప్రాంతమైన రామాయపట్నం వచ్చింది. రాష్ట్ర ప్రజల మీకు ధన్యవాదాలు చెబుతున్నారు. గూగుల్ కూడా ఏఐలో పెట్టుబడులు పెట్టేందుకు విశాఖపట్నం వస్తోంది. గూగుల్ ప్రతినిధులు నాతో సమావేశమైనప్పుడు భవిష్యత్తులో పన్నులు పెంచే అవకాశం ఉందా అని ప్రస్తావించారు.

### ఇక విజయాలు తప్ప అపజయాలు ఉండవు

'మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు నిరంతరం కొనసాగించాలి. మధ్యలో వచ్చే విధ్వంస పాలకులతో లక్ష్యాన్ని చేరుకోలేం. నిరంతర పాలన ఇస్తే ఏ విధంగా అభివృద్ధి జరుగుతుందో చేసి నిరూపించిన వ్యక్తి మోదీ. ఎన్డీయే బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది. ఇక్కడ కూటమి ధృడంగా ఉంటే ఏపీ బలంగా ఉంటుంది. డబుల్ ఇంజన్ సర్కార్... డబుల్ డిజిట్ గ్రోత్. రెండు ప్రభుత్వాలు ఒక్కటిగా ఉంటే రెండంకెల వృద్ధి సాధ్యమై పేదరికం పోతుంది. కూటమి తరపున హామీ ఇస్తున్నా... పేదరికం లేని, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తాం. ఇది మొదటి అడుగు... ఇక జయాలే తప్ప అపజయం ఉండదు.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# 7 లక్షల మందికి ఉపాధి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన ప్రజావేదిక సభకు పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. "కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత భాధ్యతను తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల్లో ధైర్యసాహసాలు నింపితే అది ఒక బలిష్టమైన, పటిష్టమైన భారత్ అవుతుంది. అది ఒక రోజున అఖండ భారత్ అయి తీరుతుంది. భారత్ ను ప్రపంచ దేశాల్లో మూడో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా నడిపిస్తున్న మన ప్రియతమ ప్రధానికి నా తరపున, ఐదు కోట్ల మంది ఆంధ్రుల తరపున హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించి, రెవెన్యూ మంత్రిగా, ఆర్థికమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగి, టీడీపీ రథ సారథి అయి, నాలుగోసారి ముఖ్యమంత్రి అయి, తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాజకీయ ఉద్దండులు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నా హృదయపూర్వక నమస్కారాలు. నా సహచర మంత్రి నారా లోకేశ్ కు, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, బీజేపీ నేతలకు పేరుపేరునా నమస్కారాలు. మాకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు పేరుపేరునా నమస్కారాలు. ఇవాళ ప్రధాని మోదీ 7 లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.2.10 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అవినీతితో కూరుకుపోయి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక విలవిల్లాడుతున్న తరుణంలో మీరు మా కోసం నిలబడ్డారు. లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులతో మాకు అండగా నిలుస్తున్నందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు. 24 గంటలు తాగునీరు, మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు వేయగలుగుతున్నామంటే అందుకు కారణం మోదీ గారు వెన్నుతట్టి మద్దతుగా నిలుస్తున్నారు. గత ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఏపీ అంధకారంలో మునిగిపోయినప్పుడు... ఆంధ్రాకు ఇక ఎలాంటి అవకాశమే లేదు అనుకున్న సమయంలో... ఇటువంటి స్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్రానే అనుకునేలా చంద్రబాబు నాయకత్వంతో ప్రధాని మోదీ నిర్దేశకత్వంలో వారి సూచనలు, సలహాలతో మా మంత్రి వర్గం, కార్యకర్తలు అభివృద్ధిలో భాగమవుతాం. ప్రజలు మాపై నమ్మకం పెట్టారు....ఆ నమ్మకం ఫలితమే ఇవాళ రూ.2 లక్షల కోట్లకు పైగా పనులు రాష్ట్రానికి వచ్చాయి. ఈ దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేలా ప్రధాని మోదీకి ఆ లక్ష్మీనరసింహస్వామి దీర్ఘాయుష్షును ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### రూ. 2 లక్షల కోట్ల ప్రాజెక్టులు...ఏపీ దిశ మారే రోజు: మంత్రి నారా లోకేష్ ..!

విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ సభలో ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ ఆసక్తికర ప్రసంగం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని నమో పేరిట వేనోళ్ల కొనియాడారు. ఆయన ఏమన్నారో లోకేష్ మాటల్లోనే...! "సిటీ ఆఫ్ డెస్టినీకి వచ్చిన నరేంద్ర మోదీకి హృదయపూర్వకం స్వాగతం పలుకుతున్నాం. ప్రతి భారతీయుడి హృదయంలో నమో ఉన్నారు. ఇవాళ ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందంటే అందుకు కారణం నమో. ఆయన ప్రధాని అనే పదానికి అర్థం మార్చారు. గతంలో ప్రధానులుగా ఉన్నవారు కేవలం ప్రధానిగానే ఉంటే... నేడు మన నమో ప్రజలమనిషిగా మారారు. నమో విజన్ ఎప్పుడూ ప్రపంచస్థాయిలో ఉంటుంది... కానీ ఆయన హృదయం మాత్రం భారత్ తోనే ఉంటుంది. నమో అంటే పేదల విశ్వాసం... పేదల చిరునవ్వు నమో... యువత భవిత నమో... మహిళల ఆత్మగౌరవం నమో. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు నమో కృషి చేస్తున్నారు. విజన్ ఉన్నవారు దునియా అంతా చూస్తారు. చంద్రబాబు విజన్ 2020 అంటే కొందరు ఎగతాళి చేసి వెటకారంగా మాట్లాడారు. ఇవాళ హైదరాబాద్ వెళ్లి చూస్తే ఆయన విజన్ లో చెప్పిన ప్రతి మాట నిజమైంది. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకటించారు. ఇక, గత ప్రభుత్వ నిర్వాకంతో వెంటిలేటర్ పై ఉన్న ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ అందించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. రూ.1000 పెన్షన్ పెంచేందుకు గత ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టింది... కానీ మన సీబీఎన్ ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ రూ.1000 పెంచారు. మూసేసిన అన్న క్యాంటీన్లు తెరిపించారు... దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. త్వరలోనే మెగా డీఎస్సీ రాబోతోంది... దటీజ్ సీబీఎన్. ఇవాళ చరిత్రలో నిలిచిపోయే రోజు. రాష్ట్ర దశ, దిశ మార్చే రూ.2 లక్షల కోట్ల విలువ చేసే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేయబోతున్నారు. ఉత్తరాంధ్ర కల అయిన విశాఖ రైల్వే జోన్, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్, పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, అనేక రోడ్ల ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించబోతున్నారు. అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యం. మోదీ మూడోసారి ప్రధాని అయ్యారు. 2014 నుంచి 19 వరకు జరిగిన అభివృద్ధిని మీరంతా చూశారు. అదే 2019 నుంచి జరిగిన విధ్వంసాన్ని కూడా అందరూ చూశారు. మరోసారి మోదీకి ఏపీ ప్రజల తరఫున బేషరతుగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. నార్త్, ఈస్ట్, సౌత్, వెస్ట్... ఇలా ఎక్కడికి వెళ్లినా ఒకటే మేనియా... అదే నమో మేనియా... అందరికీ నమస్కారం... జైహింద్" అంటూ నారా లోకేశ్ తన ప్రసంగం ముగించారు.

# రోడ్ షోలో మోదీపై పూల వాన

(మొదటి పేజీ తరువాయి)

చేతులూపుతూ...నమస్కరిస్తూ...టాటా చెబుతూ ముందుకు సాగారు. రోడ్ షో లో మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మోడీని చూసేందుకు వేలాదిగా ప్రజలు పోటెత్తారు. భారీ జన సందోహం ఉన్నప్పటికీ ఎలాంటి తొక్కిసలాట జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. సిరిపురం సెంటర్ దరి వెంకటాద్రి వంటిల్లు నుంచి ఏయూ ఇంజినీరింగ్ కాలేజి వరకు రోడ్డుకు ఇరువైపులా జనం పోటెత్తారు. ఎన్నికల వేళ ఇదే త్రయం విజయవాడలో నిర్వహించిన భారీ రోడ్ షోను తలదన్నేలా విశాఖలో భారీ ఎత్తున రోడ్ షో జరిగింది. ఎన్డీయే కూటమి గెలిచాక ప్రధాని మోదీ తొలిసారి ఏపీ వచ్చిన నేపథ్యంలో... ప్రధాని పర్యటనను ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అడుగడుగునా విజయోత్సాహం ప్రతిబింబించేలా భారీ ఏర్పాట్లతో రోడ్ షో ఏర్పాటు చేసింది. మోదీ, చంద్రబాబు, పవన్ వాహనం నేరుగా ఏయూ ఇంజినీరింగ్ కాలేజి మైదానంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలోకి ప్రవేశించింది. సభకు విచ్చేసిన ప్రజలకు అభివాదం చేస్తూ ముగ్గురు నేతలు ముందుకు సాగారు. ఇక, ఈ సభ ద్వారా మోదీ ఏపీకి సంబంధించిన అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వేదికపైకి చేరుకున్న అనంతరం ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు సత్కరించారు. మోదీకి శేషశయనుడి విగ్రహం, అరకు కాఫీని బహూకరించారు. వేదికపై మోదీ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత, మంత్రి నారా లోకేశ్ తదితరులు ఆసీనులయ్యారు.

# 'యూనిటీమాల్' తో చేనేతకు ఊతం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలన్నారు. చేనేత, హస్త కళల ఉత్పత్తిదారులకు ఆర్థిక భరోసా కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

### వ్యాపారం, వినోదం...

యూనిటీమాల్ ను అటు వ్యాపారులకు, ఇటు వినోదానికి ప్రాధాన్య ఉండేలా నిర్మించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. జీ ప్లస్ 4 పద్ధతితో నిర్మిస్తున్న ఈ భవనంలో మొదటి రెండు అంతస్తుల్లో 62 షాపులు ఏర్పాటు చేయనున్నామని, మూడో అంతస్తులు సముద్రాన్ని వీక్షించేలా సీ వ్యూతో పాటు రెస్టారెంట్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. నాలుగో అంతస్తులో కన్వెన్షన్ హాలుతో పాటు రెండు మినీ థియేటర్లు, రిటైల్ స్టోర్లు, రెస్టారెంట్లు వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒకే భవనంలో వ్యాపారాలు, వినోదం లభించేలా ఈ నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రుషికొండ బీచ్, రామానాయుడు స్టూడియో వంటి పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులను ఆకట్టుకునేలా యూనిటీమాల్ నిర్మించనున్నామన్నారు.

### అమ్మకాలు పెంచండి...

అనంతరం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న మోడ్రనైజ్డ్ లేపాక్షి షోరూమ్ ను, సిరిపురంలో ఉన్న ఆప్కో షోరూమ్ ను మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా షాపుల్లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలను, హస్త కళారూపాలను పరిశీలించారు. ఏయే వస్త్రాలు ఎంతమేర విక్రయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రోజువారి అమ్మకాల వివరాలను ఆరా తీశారు. రాబోయే సంక్రాంతిని దృష్టిలో పెట్టుకుని చేనేత వస్త్రాల విక్రయాలు పెరిగేలా ప్రచారానికి పెద్దపీట వేయాలన్నారు. చేనేత వస్త్రాలపై ఇస్తున్న రాయితీపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మకాలు సాగించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### మంత్రులు అనిత, సంధ్యారాణితో భేటీ

విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి సవిత...మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర హోం మంత్రి అనిత నివాసంలో వారిద్దరినీ కలిశారు. ఈ సందర్భంగా ముగ్గురు మంత్రులు ప్రస్తుతం రాష్ట్రం నెలకొన్న రాజకీయాంశాలపై చర్చించుకున్నారు.

### ప్రధాని మోడీ సభలో పాల్గొన్న మంత్రి సవిత

ఏయూ మైదానంలో వర్చువల్ విధానంలో విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులు ప్రారంభం, శంకుస్థాపనతో పాటు అంకితం చేసే కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ప్రధాని నరేంద్రమోడికి, సీఎం చంద్రబాబుకు మంత్రులతో కలిసి ఆమె ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, పలు శాఖల అధికారులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ డిజిటల్ టెక్నాలజీ పవర్ హౌస్ గా మారుతున్న ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

మెడ్ టెక్, స్మార్ట్ టెక్నాలజీస్ కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యరంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏవిధమైన మార్పులు తీసుకువచ్చిందో మనం చూశాం.

### ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం

2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం. 2020 విజన్ భాగంగా చంద్రబాబునాయుడు గారు ఐటీని అభివృద్ధి చేశారు. ఇప్పుడు విజన్ 2047లో భాగస్వామ్యం కావడం నా అదృష్టం. చంద్రబాబునాయుడు గారి సారథ్యంలో 2047 కలను సాకారం చేస్తాం. ఉద్యోగాలు పొందేందుకు, కల్పించేందుకు ఇన్నోవేషన్ తో పాటు పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలో సమూల మార్పులు తీసుకువస్తాం. ఉన్నత విద్యను సంస్కరిస్తాం. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో ఏపీ ప్రస్తుతం 9వ స్థానంలో ఉంది. దీనిని 3వ స్థానానికి తీసుకువస్తాం. ఇందుకు పరిశ్రమ వర్గాలు తమవంతు సహకారం అందించాలి. విశాఖలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర సాంకేతిక విప్లవంలో ఏపీ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్ తనవంతు పాత్ర పోషించాలి. సంక్షోభాలనే అవకాశాలుగా మలచుకోవాలని మా నాయకుడు చెప్పారు. ఇది మన అవకాశం. ఏపీ అభివృద్ధికి ప్రధాని ఎంతో సహకరిస్తున్నారు. నేడు 2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం. రాయలసీమలోని అనంతపూర్ కు కియా పరిశ్రమ రావడం ద్వారా తలసరి ఆదాయంలో 3వ స్థానంలో ఉండి గోదావరి జిల్లాలతో పోటీపడుతోంది. కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ హబ్ గా రూపొందిస్తాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం. గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా మారుస్తాం. ఉత్తరాంధ్రకు త్వరలోనే ప్రపంచంలోనే అతిపెద్ద కెమికల్ పార్క్ రాబోతోంది. విశాఖకు డేటా సెంటర్ తీసుకువస్తాం. త్వరలోనే టీసీఎస్ రాబోతోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను నెలకొల్పుతాం. పారిశ్రామికవేత్తలకు అన్ని విధాల సహకారం అందిస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ.. ఏపీలో ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. సంక్షోభాలనే అవకాశాలుగా మల్చుకుందాం. ఈ ఐదేళ్లు చాలా కీలకం. నూతన ఆవిష్కరణలకు సిద్ధంగా ఉన్నాం. విశాఖను ఐటీ హబ్ గా మార్చేందుకు అవసరమైన ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తాం. పరిశోధన రంగాన్ని కూడా మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎన్ఎఫ్ ఛైర్మన్ శ్రీధర్ కొసరాజుతో పాటు కేడీఈఎమ్ ఛైర్మన్ బీవీ నాయుడు, అలోన్ఓఎస్ కో-ఫౌండర్ సీపీ గుర్నాని, ఎస్టీపీఐ డైరెక్టర్ శ్రీమతి సి.కవిత, ఐటీఏపీ ప్రెసిడెంట్ శ్రీమతి లక్ష్మీ ముక్కవిల్లి తదితరులు పాల్గొన్నారు.










# ఐఎన్ఎస్ డేగలో ప్రధాని నరేంద్ర మోదీకి గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ఆత్మీయ స్వాగతం

**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఐఎన్ఎస్ డేగలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు ఆత్మీయ స్వాగతం పలికారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం ఐఎన్ఎస్ డేగాకు బుధవారం సాయంత్రం చేరుకున్నారు. ఈ క్రమంలో ప్రధానికి రాష్ట్రానికి చెందిన రాజకీయ, అధికార ప్రముఖులు స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులతో పాటు పార్లమెంటు సభ్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు డి. పురంధేశ్వరి, ఈస్టర్న్ నేవల్ కమాండర్ వైస్ అడ్మిరల్ పెందార్కర్, రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఆర్. కృష్ణయ్య, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు), శాసన సభ్యులు సిహెచ్ ఆదినారాయణ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, అతిది గజపతి రాజు, కోండ్రు మురళీ మోహన్, కొణతాల రామకృష్ణ, కామినేని శ్రీనివాసరావు, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, శాసన మండలి సభ్యులు, విప్ వేపాడ చిరంజీవిరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.









## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపుల మొక్కల తొలగింపు

**స్థానిక ఎస్ ఐ పి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం**

**రహదారి మలుపులో మొక్కలు తొలగించడంతో తొలగిన ఇబ్బందులు**



గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్: పార్వతీపురం గరుగుబిల్లి ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పరిధి లోని గొల్లవానివలస రహదారి సమీ పంలోని మలుపులో పిచ్చి మొక్కల ను తొలగించేందుకు మండల పోలీస్ శాఖ అధికారులు బుధవారం తగు చర్యలు చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు గొల్లవానివలస రహదారి మలుపులో ఉన్న పిచ్చి మొక్కలను శ్రమదానంతో తొలగిం చడం జరిగిందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు తెలిపారు. రహదారి మలుపులో పిచ్చి మొక్కలు అధికంగా ఉండ టంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చే సమయంలో దగ్గరకు వచ్చి నంత వరకు కనబడక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. ఈమేరకు శ్రమదానముతో రహదారి మలుపులోని పిచ్చి మొక్క లను తొలగించడం జరిగిందని ఎస్సై రమేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అచ్యుత రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభకు తరలిన వెళ్లన ఆర్టీసీ బస్సులు

**నర్సీపట్నంలో పరీక్షల రాసిస్తున్న విద్యార్థులకు. ఉద్యోగులకు తప్పని తిప్పలు**

**ఆర్టీసీ కాంప్లెక్స్‌లో నరకం చూస్తున్న ప్రయాణికులు**

నర్సీపట్నం జనవరి 8: మేజర్ న్యూస్‌బీ ప్రధాని మోడీ విశాఖ పర్యటనకు నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుండి బస్సులు ప్రధాని సభకు పంపించడంతో ప్రయాణికులు నరకయాతన అనుభవించారు. చింతపల్లి సీలేరు విశాఖపట్నం. తుని. చోడవరం ప్రాంతాలకు వెళ్లాల్సిన ఉద్యోగులు ఎలా వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడ్డారు. అవంతి కాలేజీలో జరుగుతున్న పరీక్షా కేంద్రానికి వెళ్లడానికి విద్యార్థులు నాన్న తిప్పలు పడ్డారు. ముందుగా ఆర్టీసీ బస్సులు ఉండవని ప్రకటన జారీ చేయకపోవడంతో పల్లెటూర్ల నుంచి వేలాదిమంది ఆర్టీసీ డిపోకు తరలివచ్చారు. ఏ రూట్ లోను కూడా బస్సులు తిప్పకపోవడంతో అందరూ అవస్థలు పడ్డారు ఆర్టీసీ బస్సుల్ని మళ్లించారు.. ఒక్క విశాఖ డిపో పరిధి నుంచే సుమారు 300బస్సుల్ని మోడీ సభ కోసం మళ్లించారు. దీంతో బస్సులు లేక జనం నరకం చూస్తున్నారు. ఉదయాన్నే విద్యాసంస్థలకు బయల్దేరాల్సిన అనేక మంది విద్యార్థులు ఇంటికే పరిమిత మయ్యారు.. రూరల్ ప్రాంతాలకు వెళ్లాల్సిన వారంతా బోరున విలపిస్తున్నారు. ఒకటీ అరా వస్తున్నా వాట్లోకి ఎక్కాలన్నా పిల్లా పాపలతో నానా యాతనా పడుతున్నారు.నర్సీపట్నంలో బస్టాపులన్నీ ఖాళీగానే ఉన్నాయి. మోడీ సభ సాయంత్రం 4.45కు ప్రారంభం కానుండగా తెల్లారి నుంచే బస్సుల్ని నిలిపి వేయడం పై ప్రజలు రుస రుస లాడుతున్నారు. ప్రతి గ్రామానికి పంచాయతీలకు బస్సులు పంపించడంతో మోడీ సభకు హాజరు కావడం కోసం గ్రామాలకు బస్సు ల ను కేటాయించారు. ఆటోలు, మ్యాక్సీలు, కార్లు ఉన్నా ఆర్టీసీ బస్సుల్ని కూడా జత చేశారు. నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రయాణికులకు సమాధానం చెప్పాల్సిన ఆర్టీసీ అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు.




## ఆహార నియమావళి పాటించాలి

**మున్సిపల్ ఏ ఎస్ ఓ**

పార్వతీపురం రూరల్ జనవరి 8 (మేజర్ న్యూస్): గర్భిణీల్లో చాలా శాతం మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని ,దీనికి ప్రధాన కారణం సరైన నియమావళితో ఆహారం తీసుకోపోవడమే అని మున్సిపల్ ఏఎస్ఓ



వీర్ నాయుడు అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా వాడాలని అలాగే సరైన సమయంలో వైద్య అధికారులకు సూచనలు పాటించాలని అన్నారు. బుధవారం పట్టణ పరిధిలో గల జగన్నాధపురం అర్బన్ పీహెచ్సీను సందర్శించి గర్భిణీ మహిళలు ,బాలింతలకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రక్తహీనతతో ఏ గర్భిణీ ఉండకూడదని ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం సక్రమంగా తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో శిశువును జన్మనివ్వలని అన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం

**క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి**

**రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ వెల్లడి**





గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్న మెంట్ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల పరిధి లోని రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. మండల పరిధిలోని రావి వలస గ్రామంలో మరిశర్ల వెంకటరా మినాయుడు క్రీడా ప్రాంగణంలో స్వర్గీయ నగిరెడ్డి గంగమ్మ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న గ్రామీణ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎంపీటీసీ సభ్యులు భరత్ కుమార్ ప్రారంభిం చారు. ఈసందర్భంగా జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంత గానో దోహదపడతాయని పేర్కొన్నా రు. క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకా రులు గెలుపు ఓటములను ఒకేలా తీసుకోవాలని క్రీడాకారులను కోరా రు. ఈకార్యక్రమంలో తోటపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆర్నిపల్లి గంగాధరనాయుడు, గుంట్రెడ్డి వెంకటనాయుడు, గుంట్రెడ్డి భాను మూర్తి, హైస్కూల్ ఎస్ ఎం సి చైర్మన్ కొల్లి గౌరునాయుడు ,గుంట్రెడ్డి తమ్మి నాయుడు, తదితరులు పాల్గొన్నా రు.

## పిఎం నరేంద్రమోడీ బహిరంగ సభకు తరలి వెళ్లిన కూటమి నాయకులు

**మండల టిడిపి కన్వీనర్ అక్కేన మధు ఆధ్వర్యంలో తరలి వెళ్ళిన నాయకులు ...**

**టిడిపి నాయకులు తవిటినాయుడు, అంబటి రాంబాబు, కోట సుమన్ తదితరులు**







గరుగుబిల్లి, జనవరి 8 ,మేజర్ న్యూస్: విశాఖపట్నంలో జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహి రంగ సభకు కూటమి నాయకులు అధిక సంఖ్యలో బుధవారం తరలి వెళ్లారు. ఈమేరకు విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు విచ్చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విప్ మరియు, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో మండలము నుంచి బస్సుల్లో బయ లు దేరి వెళ్లారు. మండల పరిధిలోని ఎర్రన్నగుడి జంక్షన్ నుంచి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నాయకులు మరడాన తవిటినాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంతోషపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమ న్), కుడి కాలువ పరిధిలోని నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాసరావు, కొత్తూ రు నీటి సంఘం ఉపాధ్యక్షులు కండేన బలరానాయుడు, నగిరెడ్డి సింహాచలం, తదితరులు తరలి వెళ్లా రు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు మండలము నుంచి విశాఖపట్నంకు రెండు బస్సు లు వేయడంతో ఈబాధ్యతలను మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులకు అప్పగించారు. మండ ల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, వి ఆర్ ఓ లు తాతా రవికుమార్, మండంగి గౌరీశంకర్రావు, టిఏ మరిశర్ల హరి కృష్ణ ,క్షేత్ర సహాయకులు నల్ల సూర్య నారాయణ, మండల ఫకీరునాయు డు, గాడి వెంకటనాయుడు, తదిత రులకు బాధ్యతలు అప్పగించడంతో దగ్గర వుండి పర్యవేక్షించారు.

## 'నేను - నా జీవితం' పుస్తక ఆవిష్కరణ

**రిక్షావాలా టు చైర్మన్ గా ఎదిగిన రొంగలి పోతన్న**



విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : రాజకీయ వేత్త, నిస్వార్థ సేవాతత్పరుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న రచించిన 'నేను - నా జీవితం' పుస్తకాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి. సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర గాంధీ స్మారక నిధి సమన్వయ కర్త పారి నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ సురేష్ బాబు మాట్లాడుతూ పోతన్నతో తనకున్న అనుబంధం గురించి వివరించారు. మరో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయాన్ని చదువుల వనంగా తీర్చిదిద్దారని కొనియాడారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు మాట్లాడుతూ 1972 లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు రాజ్యమేలుతున్న కాలంలో ఆయన రాజకీయాలలో ఆరంగ్రేటం చేశారని వివరించారు. లోకసత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ రాజకీయాలలో ఎదగాలంటే కులం, ధన బలం ఉండాలని ఆ రెండు లేనందునే పోతన్నకు ఉన్నత పదవులు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ సాహిత్య వేత్త జక్కు రామకృష్ణ పోతన్న గొప్పతనం గురించి వివరించారు. అనంతరం పలువురు ఆయనను శాలువాలాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని స్వలాభపేక్ష కోసం రాయలేదని కుటుంబ సభ్యులకు వంశ వృక్షం తెలియాలని రాశానన్నారు. గత 53 ఏళ్లుగా రాజకీయాలలో వున్నానన్నారు. ప్రముఖ దివంగత నేత సాంబశివరాజు, వై సీపీ నేత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వంటి నేతల మన్ననలు పొందానన్నారు. తాను పనిచేసిన ఐదున్నర ఏళ్ళలో జిల్లా గ్రంధాలయ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దానన్నారు. గతంలో రాజకీయాలలో ఎందరో సేవభావం కలిగిన నేతలు ఉండేవారని వారిలో మాజీ ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు, దామోదరం సంజీవయ్య, పుచ్చలపల్లి సుందరయ్య వంటి గొప్ప నేతలు ఉండేవారని గుర్తు చేశారు. నేడు ధనం, కులం ప్రధానంగా రాజకీయాలు నడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మార్పు రావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. వి. సూర్య నారాయణ రాజు, ప్రముఖ న్యాయవాది ఎస్.ఎస్.ఎస్.ఎస్. రాజు, గురజాడ విద్యాసంస్థల అధినేత ఎం. వి. ఆర్. కృష్ణాజీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి రాజు, దవల సర్వేశ్వర రావు, పీవీఎల్ సుబ్బారావు, కనక సింహాచలం, అబ్దుల్ రవూఫ్, మజ్జి కాంతారావు, దయానంద్, బంగారునాయుడు, సీనియర్ జర్నలిస్ట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి: ఎస్ ఐ

చీపురుపల్లి జనవరి 8 మేజర్ న్యూస్: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ ఐ ఎల్ దామోదర రావు చెప్పారు. మండలంలోని రావివలస సెంటర్ నుండి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి మలుపుల వద్ద ఇరువైపుల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ఎదురుగా



వచ్చే వాహనాలు కనిపించే విధంగా తుప్పలను తొలగించే సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రం నుండి లావేరు ప్రధాన రహదారిలో నిత్యం జరుగుతున్న రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రొక్లైన్ ను ఏర్పాటు చేసి తొలగింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రానున్న సంక్రాంతి పండుగల దృశ్య ఈ రహదారిలో ఎక్కువగా రాకపోకలు సాగే అవకాశం ఉన్నందున ప్రమాదకరమైన మలుపుల వద్ద తుప్పలను తొలగిస్తున్నామని ఎస్సై వివరించారు. వాహన చోదకులు కూడా హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని సూచించారు. మలుపుల వద్ద ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదన్నారు. వాహనాలు నడిపే వ్యక్తి వద్ద సరైన రికార్డులు ఉండాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## వీధి కుక్కల బారి నుంచి పట్టణ ప్రజలను కాపాడండి

నర్సీపట్నం జనవరి 8 మేజర్ న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో కుక్కలు ప్రజలపై దాడులు పెరిగిపోయాయి. కుక్కకాటుతో ప్రజలు ఆసుపత్రుల లో వై వైద్య సేవలు పొందుతున్నారు. ప్రజల బాధలు అర్థం చేసుకొని వీధి కుక్కల బారి నుంచి నర్సీపట్నం పట్టణ ప్రజలను కాపాడాలని బీఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ప్రస్తుతం పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువైందన్నారు. మున్సిపాలిటీలో అనేక చోట్ల వీధి కుక్కలు దాడి చేసి కరవడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో బాధితులు చికిత్స పొందుతున్నారని చెప్పారు. తక్షణమే మున్సిపల్ అధికారులు వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, లేకుంటే బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర, చిరంజీవి, మహేష్ పాల్గొన్నారు.



## మకరజ్యోతి మహోత్సవాలను విజయవంతం చేయాలి

**మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్**

నర్సీపట్నం జనవరి 8 మేజర్ న్యూస్:నర్సీపట్నం శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో గత ఎన్నో సంవత్సరాలుగా మకర జ్యోతి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నర్సీపట్నం ప్రాంతం ప్రజలకు సంక్రాంతి పండుగ బంధువులకు స్నేహితులకు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కనుముందు చేసే అద్భుతమైన సంస్తి కార్యక్రమాల ద్వారా సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం మకర జ్యోతి మహోత్సవాలను యువ నాయకుడు రాజేష్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ నెల 13 నుంచి 15 వరకు నర్సీపట్నంలో నిర్వహించే అయ్యప్ప మకరజ్యోతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ కోరారు. ఏటా మూడు రోజుల పాటు నిర్వహించే అయ్యప్ప మకరజ్యోతి సంబరాల సందర్భంగా బుధవారం రాజేష్ దంపతులు రాట వేసి, బ్రోచర్లను విడుదల చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సతవాల్లో భాగంగా 13 నుంచి 15 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దీనిలో భాగంగా 13 నుంచి 15 వరకు రోజూ ఉదయం ఆరు గంటల నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు , పంచామృతాభిషేకాలు నిర్వహిస్తారన్నారు. 14న మధ్యాహ్నం 2 నుంచి 5



గంటల వరకు విష్ణు సహస్రనామ పారాయణం ఉంటుందని, అవతార్ మోహర్ బాబా, సత్యసాయి బాబా సంకీర్తనలు ఆలపిస్తారన్నారు. సాయంత్రం ఐదు గంటలకు పట్టణంలో స్వామి వారి రథయాత్ర ఉంటుందన్నారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ గజముఖ నృత్య అకాడమీ వారిచే క్లాసికల్ నృత్య ప్రదర్శన జరుగుతుందన్నారు. సాయంత్రం ఆరు గంటలకు కొన్ని విభాగాల్లో ప్రతిభ కనబర్చిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రాజేష్ పేర్కొన్నారు. రాత్రి ఏడు గంటల నుంచి బాలు రైడర్స్ వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. దీనిలో



జబర్దస్త్ టీం పల్సర్ బైక్ ఝూన్సీ, రమేష్ మాస్టర్ తో పాటు మరికొంతమంతి పాల్గొననున్నట్టు ఆయన వివరించారు. చివరిగా కనుమ రోజు పల్సర్ బైక్ రమణ ఆధ్వర్యంలో రేలారేరేలా డాన్స్ తో పాటు మనిపూర్ స్పెషల్ ఆర్ట్స్ వారిచే ఫోక్ డాన్స్ నిర్వహించనున్నట్టు రాజేష్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకుని, అయ్యప్పస్వామి ఆశీర్వాదాలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఉపాధి ఎఫ్ఏలకు పలు అంశాలపై

# శిక్షణా కార్యక్రమం

**ఉపాధిలో క్షేత్ర సహాయకులకు లక్ష్యాలు నిర్దేశం**
**300 రూపాయలు వేతనం గిట్టు బాటు అయ్యేలా పనులు చేయిం చాలి**
**ఇకపై ఉన్నతాధికారులు ముందుగా నిర్ణయించిన పనులు చేపట్టాలి**
**రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఉత్తర్వులు జారీ**



గరుగుబిల్లి, జనవరి 7,మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులు కనీస వేతనం 300 రూపాయలు గిట్టుబాటు అయ్యేలా క్షేత్ర సహా యకులు తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈనేపద్యంలో రాష్ట్ర పంచా యతీరాజ్ మరియు గ్రామీణ అభి వృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు ఆయా గ్రామపంచాయతీల్లో క్షేత్ర సహాయకులు అక్కడ పరిస్థితు లకు అనుగుణంగా పనులు చేయిం చడం జరుగుతుండేది. అయితే గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడు తున్న పనులే మరలా చేపడు తుండడంతో ప్రయోజనం లేదని భావించిన రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఇకనుండి ముందుగా తెలియజేసిన పనులు మాత్రమే చేపట్టాల్సి ఉందని ఉపాధి హామీ పథకం అధికారులకు స్పష్ట మైన ఆదేశాలు జారీ చేశారు. చేపట్టా ల్సిన పనులను ముందుగానే ఇకపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి గ్రామపంచా యతీల్లో ఏ పనులు చేపట్టాలో ముందుగానే మండల ఉపాధి హామీ పథకం అధికారులకు తెలియజేయ నున్నారు. ఆపనులు మాత్రమే వేతన దారులతో క్షేత్ర సహాయకులు చేయించాల్సి ఉంది. ముఖ్యంగా ప్రస్తుతం చేపట్టనున్న ఉపాధి హామీ పథకం పనుల్లో వ్యవసాయ అను బంధ పనులు కచ్చితంగా 60 శాతం మేర చేపట్టాల్సి ఉంది. మిగిలిన 40 శాతం పనులు స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టే వెసు లుబాటును కల్పించారు. ఈనేపథ్యం లో గురువారం ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహా యకులుతో పాటు, మెట్ లకు శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీ నాథ్ వెల్లడించారు.

# పంచభూతాలను కాపాడుకోవాలి

**జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి పారినాయుడు వెల్లడి.. జట్టులో ముగిసిన నీటి నేస్తల శిక్షణ కార్యక్రమం**







గరుగుబిల్లి, జనవరి 8 ,మేజర్ న్యూస్: ప్రకృతి ప్రసాదించిన పంచ భూతాలైన గాలి,నీరు, నిప్పు, భూమి, ఆకాశంను కాపాడుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నారు. తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయ ప్రాంగణంలో కురుపాం, గుమ్మలక్ష్మి పురం మండలాలకు చెందిన 30 మంది "నీటి నేస్త%శీ%" లకు అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సహకారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో రెండు రోజులు నిర్వహించిన శిక్షణ కార్య క్రమం బుధవారం ముగింపు సంద ర్భంగా జరిగిన సమావేశంలో జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ పారినాయు డు మాట్లాడారు. సకల జీవరాసులు మునుగడ ఆనందదాయకంగా సాగించడానికి , అన్ని రకాల పోష కాలు కలిగిన పంటలు పుష్కలంగా లభించా లన్న అందుకు ప్రతి ఒక్క రూ పంచభూతాలకు హానికర చేసే కార్యక్రమాలు ఎవరూ చేయరాద న్నారు. ఈశిక్షణలో నేర్చుకున్న అంశాలు గ్రామాల్లోని నీటి వనరు లను గుర్తించి వాటి యొక్క ప్రాధా న్యత క్రమాన్ని పెరిగేటట్లు ప్రణాళి కలు తయారుచేసి ఆచరించి అంద రికీ ఉపయోగపడేలా చేయాలని సూచించారు. జిల్లా ప్రకృతి వ్యవ సాయ ప్రబంధకులు (డిపిఎం) పి షణ్ముఖరాజు మాట్లాడుతూ ప్రకృతి ని పరిరక్షించినచో భూమిపై జీవించే సకల జీవరాసులు మరియు అనేక రకమైన పంటలు, పసుపక్షాదులు ఆనందాయంగా ఉండడంతో పాటు రుతువులు సకాలంలో రావడం వలన రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పలు రకాల పంటలు పండించాలన్నారు. తక్కువ పెట్టుబడితో -ఎక్కువ దిగుబ డులు సాధించడం, తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ఆదాయం పొందడమే కాకుండా ఆరోగ్యక రమైన ఆహార ఉత్పత్తులు పండించడం వినియో గించడం వలన ఆరోగ్య కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగు తుందన్నారు. వినియోగదారులు ఈప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించడం వలన వారి యొక్క ఆరోగ్యాలకు పరోక్షంగా ఉపయోగ పడుతుందన్నారు. పండ్లతోటలోని మొక్కలకు అర్ధ చంద్రాకారం లేదా వృత్తాకారంలో ట్రెంచ్‌లు తీసుకు ని ,ఘనజీవామృతం, ద్రవ జీవామృ తం, వర్మి కంపోస్టు, ఎండిన ఆకులు మొదలగునవి వేసి మల్చింగ్ చేయ డం వలన, పంట దిగుబడి పెరుగు తుందన్నారు. అదేవిధంగా గింజ, పండ్ల, నాణ్యత పెరుగుతుందని, విపత్కర పరిస్థితులను తట్టుకొని దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు.జీడి పిక్కలు విలువ హెచ్చింపు కార్యక్ర మాలు ఏవిధంగా చేయాలి, నిల్వ చేయు విధానం మరియు "ఎకో ఫాంపాండ్ "వలన అన్ని రకాల పంటలకు , చేపలకు, కోళ్ళుకు బహుళ ప్రయోజన కరంగా ఉంటుం దన్నారు. ఈశిక్షణలో నేర్చుకున్న అంశాలు ఆచరించాలన్నారు. రిసోర్స్ పర్సన్ ఏ మహేష్, మాట్లాడుతూ నీటిని వృధా కాకుండా , పరిగెత్తే నీటిని నిలబెట్టడం , నిలబెట్టే నీటిని భూమిలోకి ఇంకింప చేయు ఉద్దే శంతో ఫార ఫాండ్ లు, ట్రెంచ్ లు, ఇంకుడు గుతలు, చేసుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరుగుదల కనిపిస్తుందని ప్రతి ఒక్కరు కృత నిత్యంతో పాటు పడాలని సూచించా రు. ఈకార్యక్రమంలో జట్టు ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ ఎస్. ప్రహరాజ్ ,కో డైరె క్టర్ ఎం నూకంనాయుడు , జట్టు ఫీల్డ్ కోఆర్డినేటర్స్ గొల్లు మురళీమోహన్, మరడాన గౌరీశంకర్రావు, మరియు రెండు మండలాలకు చెందిన నీటి నేస్తం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది లక్షల రూపాయలు అవినీతికి పాల్పడిన సిహెచ్ నాగపురం సర్పంచ్ టిడిపి నాయకులపై విమర్శలా!

### నాగపురం మాజీ సర్పంచ్ కోలగాన రామారావు ఎద్దేవా!

గొలుగొండ మేజర్ న్యూస్ : పంచాయితీ అభివృద్ధి పనుల్లో పాటు, రామాలయం నిర్మాణం పేరుతో పది లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డ సిహెచ్ నాగపురం సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు పై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ కొలగాన రామారావు టిడిపి నాయకులు బొప్పన ప్రసాదు డిమాండ్ చేశారు. బుధవారం సిహెచ్ నాగపురంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొలగాన రామారావు, బొప్పన ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గ్రామంలో పంచాయతీ నిధులు 3 లక్షలు, దేవాలయం నిర్మాణం



పేరుతో ఏడు లక్షలు రూపాయలు అవినీతికి పాల్పడ్డారని వీరు ఆరోపించారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసామన్నారు. అయితే గ్రామ సర్పంచ్ అవినీతికి పాల్పడి 2013, 2018 పదవి కాలంలో టిడిపి సర్పంచ్ కొలగాన రామారావు, టిడిపి నాయకులు మరుగుదొడ్లులో అవినీతి చేశారని ఆరోపిస్తూ అధికారులకు ఫిర్యాదు చెయ్యడం హాస్యాస్పదమని ఎద్దేవ చేశారు. వైసిపి పార్టీ నుండి గెలుపొందిన సర్పంచ్ బాధ్యతలు తీసుకునే ముందు అవినీతి కనిపించలేదా అని ప్రశ్నించారు. తీరా గ్రామ సర్పంచ్ అవినీతిలో కూరుకు పోవడంతో ఏం చేయాలో దిక్కుతోచక టిడిపి నాయకులు పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆలయ నిర్మాణంలో ఏడు లక్షల రూపాయలు ఏమయ్యా అని సమాధానం చెప్పాలంటూ గ్రామస్తులు అడిగినప్పటికీ సమాధానం చెప్పకపోవడం సిగ్గుచేటని అన్నారు. వైసీపీ సర్పంచ్ రఘు రామచంద్ర రావు అంగన్వాడి టీచర్ పోస్టుకు ఐదు లక్షలు, జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో ఒక్కో లబ్ధిదారు నుండి?2, వేల రూపాయలు చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. అలాగే జలసిరి బోరు లో ప్రభుత్వాన్ని మోసం చేసి జలసిరి బోరు లబ్ధి పొందారని అన్నారు. ఇలాంటి వ్యక్తి దెయ్యాలు వేదాలు వల్లినట్లు మాపై బురద చల్లడం సమంజసం కాదన్నారు. వీటన్నిటిపై ప్రభుత్వం అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పోలిశెట్టి జగ్గయ్య దొర సేనాపతి వరహాలబాబు దుంపలపుడి వెంకటేశ్వరరావు అప్పన సత్తిబాబు కంకిపాటి రామారావు పోలిశెట్టి సత్యనారాయణ ఎనుముల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన నేపథ్యంలో సిపిఐ నేత జి రాధాకృష్ణ హౌస్ అరెస్ట్

గొలుగొండ మేజర్ న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రానికి ఎన్నిసార్లు వచ్చినా కోట్లాది రూపాయలు ప్రజలకు పన్నుల భారమే తప్ప ప్రయోజనం ఏమి లేదని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏఐవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు జి రాధాకృష్ణ ఆరోపించారు. బుధవారం విశాఖపట్నం భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ వస్తున్న నేపథ్యంలో రాధాకృష్ణను హౌస్ అరెస్టు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కర్ణ ఆపి నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవడం గాని విభజన హామీలను నెరవేర్చడం కానీ ప్రభుత్వాలు ప్రజల ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి అప్పులు పాలు చేయడం రాష్ట్ర పరిస్థితి దృష్టికి వచ్చిన సమస్యలపై మరింత భారం మోపియే విధంగా ఆలోచన చేయడమే కానీ కేంద్ర ప్రభుత్వం ఎటువంటి ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేటు విద్యా వైద్య సంస్థలకు భిన్నంగా ప్రభుత్వ విద్య వైద్య రంగాలను అభివృద్ధి చేయడం లేదన్నారు ప్రజలపై జాలి దయ లేదు గాని ప్రజల ప్రక్షాన్ని ప్రశ్నించే వారిని అరెస్టులు గృహ నిర్బంధము చేయడం తప్ప ప్రజల గోడు వినిపించుకోరని స్పష్టం చేశారు.

## ఏస్ ఎన్ ఏం నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

### ఎంపీకి వినతిపత్రం అందజేసిన కాలనీ పెద్దలు

పార్వతీపురం, జనవరి 08, మేజర్ న్యూస్ :పార్వతీపురం పురపాలక సంఘం, 4వ వార్డు పరిధిలో గల సౌందర్య నారాయణ మూర్తి నగర్ కాలనీకి చెందిన పలువురు పెద్దలు కాలనీలో రొడ్డులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల



అభివృద్ధిని కోరుతూ స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు నివాసంలో ఆయన సమక్షంలో అరుకు పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనూజారాణి కి వినతిపత్రం అందజేసి అభివృద్ధికి సహకరించాలని ఆమెను కాలనీ పెద్దలు కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గొర్లి శంకరరావు, సర్పంచ్ పెండ స్రవంతి, కాలనీ పెద్దలు జల్లు రామకృష్ణ, అనంత్, పెండ రమణ, గొర్లి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### అరుకు ఎంపీ గుమ్మా తనూజారాణి



పార్వతీపురం, జనవరి 08, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తో కలసి క్యాంప్ కార్యాలయంలో ప్రజా ప్రతినిదులు, నాయకులు వద్ద నుంచి వినతులు స్వీకరణ, సమస్యల పరిష్కారంలో పాటు అభివృద్ధి పనుల మంజూరుకు హామీ ఇచ్చారు. అరకు పార్లమెంటు సభ్యులు గుమ్మా తనూజారాణి బుదవారం పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో గల మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు క్యాంప్ కార్యాలయంనకు విచ్చేయాగా ఆమెకు మాజీ ఎమ్మెల్యే తో బాటు వైసిపి ప్రజా ప్రతినిదులు, నాయకులు అంతా ఘన స్వాగతం పలుకుతూ దుస్సాలువాతో ఆమెను సత్కరించడం జరిగింది. క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ జోగారావు తో కలిసి నియోజకవర్గ పరిధిలో ఉన్న మూడు మండలాలు, పురపాలక సంఘం నుంచి విచ్చేసిన పలువురు ప్రజా ప్రతినిదులు, నాయకులు వద్ద నుంచి పలు సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి ఆయా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి పూర్తి హామీ ఇవ్వడంతో పాటు నియోజకవర్గ సమస్యలపై జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కొరకు ఆమె ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు మండలాలు ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ శ్రీరాములు నాయుడు, జడ్పీటీసీలు మామిడి బాబ్జి, అలజంగి రవి కుమార్, బలగ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు, మండలాల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, బొంగు చిట్టి రాజు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొండపల్లి రుక్మిణి, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 10 లక్షల రూపాయలతో రోడ్డు పనులు శంకుస్థాపన చేసిన సర్పంచ్ బి ఆర్ బి నాయుడు

ఆనందపురం జనవరి 8 మేజర్ న్యూస్ :ఆనందపురం మండలంలో తర్లువాడ గ్రామపంచాయతీలో 10 లక్షల రూపాయలు మండల పరిషత్ నిధులతో గ్రామంలో సిమెంట్ రోడ్లు ను బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ పార్టీలకతీతంగా కట్టుబడి ఉన్నారని సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, తా ట్రాజు అ ప్పా రా వు , బంకు రాజు, రమేష్ నాయుడు తదితరు నాయ కులు పాల్గొ న్నారు.



## పరిశ్రమలు మూసివేతతో ఉపాధి

# కోల్పోతున్నారు ఆదుకోండి

### లోకేష్‌కి నాగార్జున వినతి



చీపురుపల్లి జనవరి 8 మేజర్ న్యూస్ : విజయనగరం జిల్లాలో అనేక పరిశ్రమలు మూసివేయడంతో కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. జిల్లా అన్ని రంగాల్లో ఎంతోకాలంగా నిర్లక్ష్యానికి గురైందని, జిల్లాలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా దృష్టి సారించాలని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను కోరారు. విశాఖపట్నం వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను ఆయన బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాతో పాటు చీపురుపల్లి నియోజకవర్గం లో అధిక శాతం పరిశ్రమలు మూతపడి ఉన్నాయని తద్వారా కార్మికులు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆయన వివరించారు. చీపురుపల్లి నియోజకవర్గం తో పాటు జిల్లావ్యాప్తంగా ఉన్న పరిశ్రమలను తెరిపించి ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా కృషి చేయాలని ఆయన లోకేష్ ని కోరారు. అంతేకాకుండా జిల్లాలో పలు రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన లోకేష్ ను కోరారు.

## కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రానికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు

రావికమతం జనవరి 8 మేజర్ న్యూస్ : బుచ్చయ్యపేట మండలం కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రనికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ పరిశోధన అవార్డు లభించింది. ఈ కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త రాజ్ కుమార్ కు బుధవారం గుంటూరు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అవార్డు అందజేశారు. 2017లో ఇక్కడ ప్రారంభించిన కృషి విజ్ఞాన కేంద్రం అనతి కాలంలోనే రైతుల అభిమానం చూరగొంది. ఇక్కడ పనిచేస్తున్న శాస్త్రవేత్తలు సిబ్బంది కేంద్ర పరిధిలో 20 మండలాల్లో రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నారు. సాంప్రదాయ విత్తనాలు సాగు స్థానంలో నూతనంగా కనుగొన్న పునాది విత్తనాలు రైతులకు పంపిణీ చేస్తున్నారు. ఫలితంగా వరి చెరుకు తదితర వాణిజ్య పంటలలో అధిక దిగుబడులు రైతులు సాధిస్తున్నారు. ముఖ్యంగా బొప్పాయి, కొబ్బరి, తదితర పండ్ల తోటలు కు సంబంధించి నూతన వంగడాలు కనుగొని ఈ ప్రాంత రైతులకు పరిచయం చేశారు. దీంతో బొప్పాయి ఉత్పత్తి పెరిగింది. అలాగే బంతి,చామంతి పూల పూల మొక్కలలో తెగుళ్ళకు తట్టుకొని అధిక దిగుబడూలు ఇచ్చే కొత్త రకం వంగడాలను కేంద్ర పరిధిలో సాగు చేయడానికి రైతులను ఒప్పించారు. వీటిలో ఉత్తమ ఫలితాలు లభించడంతో క్రమంగా కృషి విజ్ఞాన కేంద్ర పరిధిలో సాగు భూముల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. వీటన్నిటిని పరిశీలనలో తీసుకున్న ఎన్జీరంగా విశ్వవిద్యాలయం కొండేంపూడి కృషి విజ్ఞాన కేంద్రాన్నీ ఉత్తమ వ్యవసాయ విజ్ఞాన కేంద్రంగా గుర్తించింది.



## పంచాయతీ నిధులతో మంచినీటి బోరు నిర్మాణం

### సర్పంచ్ కసిపెల్లి అప్పారావు



గొలుగొండ మేజర్ న్యూస్. గొలుగొండ రెల్లి కాలనీలో మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజానీకానికి పంచాయతీ నిధులతో మంచినీటి బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ కసిపల్లి అప్పారావు అన్నారు. పంచాయతీ నిధులతో ప్రజలకు అవసరమైన పనులు మాత్రమే చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ టిడిపి సీనియర్ నాయకులు గండేపల్లి రాము గ్రామస్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారిని అభినందించిన హెల్త్ అసిస్టెంట్లు

విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్. జీవన రాణిని హెల్త్ అసిస్టెంట్ల ప్రతినిధి బృందం బుధవారం కలిసి అభినందించారు. గ్రామ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించే హెల్త్ అసిస్టెంట్లు, శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. జిల్లా నాయకులు వీవీ ఎస్ ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సీతరాజు, ఎస్ వీ చిన్నారావు, కృష్ణ, రవిలు కలిశారు.



# మోడీ పర్యటనకు కదలిన కూటమి శ్రేణులు

చీపురుపల్లి జనవరి 8 మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి విశాఖ పర్యటనకు నియోజకవర్గ టీడీపీ, కూటమి శ్రేణులు బుధవారం చీపురుపల్లి నుంచి వెళ్ళారు. విశాఖపట్నంలో జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు చీపురుపల్లి నియోజకవర్గం నుంచి తరలివెళ్తున్న టిడిపి, కూటమి శ్రేణుల బస్సులను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కూటమి శ్రేణులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి విశాఖ పర్యటన ను ఎన్డీయే కూటమి శ్రేణులంతా కలిసికట్టుగా మిషన్ మోడ్‌తో పనిచేసి మోడీ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రధాని రాష్ట్రానికి వస్తున్నారని, ఇదొక చరిత్రాత్మక పర్యటన అని పేర్కొన్నారు. అందరూ ఒకే ఏజెండాతో పనిచేయాలని, గతంలో ఎన్నడూ జరగని విధంగ ఈ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.




# జనసేన బలోపేతానికి కృషి చేస్తాం



విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం అభివృద్ధి కాంక్షిస్తూ చేపట్టిన కార్యక్రమాలకు పత్రికా , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ కోరారు. విజయనగరం బాలాజీ నగర్ లోని జనసేన కార్యాలయంలో బుధవారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో నూతన సంవత్సర, భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగల సందర్భంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విక్రమ్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలో చేరిన విషయం అందరికీ తెలిసిందేనని, జనసేన బలోపేతానికి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు కృషి చేస్తామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా ఉంటూ అలుపెరుగక రాష్ట్రంలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై పాలన సాగిస్తున్నారన్నారు. ఒక డిప్యూటీ సీఎం గా ఉంటూ ప్రతికూల వాతావరణం లో సైతం మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించడం కళ్యాణ్ బాధ్యతాయుత వ్యవహారశైలిని తెలియజేస్తుందన్నారు. జనసేన అధినేత పని చేస్తున్న తీరు ప్రశంసలు అందుకుంటుందన్నారు. ఎన్నికల్లో కూటమి విజయంలో ఆయన పోషించిన పాత్ర కీలకమైందని అన్నారు. విజయం సాధించాక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ఇస్తున్న ప్రాధాన్యత ఆదర్శప్రాయం అన్నారు. రాష్ట్రంలో అన్ని పంచాయతీల్లో 13,326 సదస్సులు నిర్వహించి ప్రజల ఆమోదం మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే విధంగా చేయడం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గొప్పతనం అని కొనియాడారు. భోగాపురంలో విమానాశ్రయం ఏర్పాటు కావడం విజయనగరం అభివృద్ధికి పెద్ద ప్రయోజనకరమన్నారు. గాజువాక నుంచి భోగాపురం వరకు 76 కిలోమీటర్ల మేర మెట్రో రైలు కనెక్టివిటీని ప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదించింది. ప్రభుత్వం రూ.17000 కోట్ల నిధులతో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రతిపాదించింది. దీనిని విజయనగరం నగరానికి పొడిగించడం వల్ల ప్రతిరోజూ విశాఖపట్నంకు వివిధ ప్రయోజనాల కోసం ప్రయాణించే వేలాది మందికి ప్రయోజనం చేకూరుతుంది. అలాగే నగరంలో ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ నుంచి చింతలవలస మీదుగా భోగాపురం వరకు 100 అడుగుల రోడ్డును అభివృద్ధి చేయాలని కోరారు. రహదారి అభివృద్ధి సాగిన ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుంది అని అన్నారు. విశాఖపట్నం, విజయనగరం జంట నగరాలుగా భవిష్యత్తులో అభివృద్ధి చెందడం ఖాయమని అన్నారు. పిఠాపురంలో జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేసేందుకు కృషి చేస్తామన్నారు. జనసేన నాయకురాలు డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలకు ఈరోజు ఎంతో మంచి రోజు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖలో ఉత్తరాంధ్ర ప్రజల ప్రయోజనాల కోరి రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆరు నెలల కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. కూటమి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. మీడియా మిత్రులు తాము చేపట్టే కార్యక్రమాలకు అండగా ఉండాలని, మద్దతు పలకాలని కోరారు.

# తోటపల్లి ఆలయాల హుండీల లెక్కింపు

## కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ

## బి.అప్పలనాయుడు పర్యవేక్షణలో హుండీలు లెక్కింపు



గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్: గరుగుబిల్లి మండలం, తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగావళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వరస్వామి, మరియు శ్రీకోదండరామస్వామి వారి ఆలయాల హుండీలు లెక్కిం పు కార్యక్రమం బుధవారం చేపట్టా రు. శ్రీవెంకటేశ్వరస్వామి, మరియు కోదండరామస్వామి ఆలయాల్లోని హుండీల్లో భక్తులు కానుకల రూపం లో నుంచి వచ్చిన ఆదాయంను గ్రామపెద్దలు, దేవాదాయశాఖ అధి కారుల సమక్షంలో తెరిచి లెక్కించ డం జరిగిందని దేవస్థానం కార్యని ర్వాహన అధికారి వి వి సూర్యనా రాయణ తెలిపారు. దాదాపు 72 రోజులకుగాను శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి మూడు లక్షల 51 వేల 594రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. అదే విధంగా శ్రీకోదండ రామస్వామి ఆలయం నుంచి 12, 490 రూపాయలు ఆదాయం వచ్చిం దన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం నుంచి వచ్చిన బి అప్పలనాయుడు పర్యవేక్షణలో హుండీలు లెక్కింపు చేపట్టామ న్నారు. ఈహుండీల లెక్కింపు కార్యక్రమంలో శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్య లు ,మార్కొండ పకీరునాయుడు, గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చిన్నారావు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు , పెదారపు పోలిరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# లంకవానిపాలెం గ్రామంలో ఉపాధ్యాయునిపై అధికారులకు గ్రామ ప్రజలు, ఫిర్యాదు

కే కోటపాడు, జనవరి 8 (మేజర్ న్యూస్): అనకాపల్లి జిల్లా, కె కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామంలో ఉపాధ్యాయుడు కోరుపోలు తాతంనాయుడు అరాచకాలు మితిమీరిపోయాయి. సదరు ఉపాధ్యాయుడు విజినిగిరి గ్రామం, జామి మండలం ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు ,తన వృత్తి భాద్యతలు మరచి, గ్రామంలోని వ్యక్తులపై తప్పుడు పిర్యాదులు దేవస్థానం వారికి చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం అనివార్యంగా మారింది. దీనితో విసుగు చెందిన కోరుపోలు రామకృష్ణ అనే వ్యక్తి సదరు ఉపాధ్యాయుడు గ్రామంలోని దేవస్థానం భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని,ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామంలోని ఉపాధ్యాయుడు చేస్తున్న అరాచకాలపై కలెక్టరుకు,జిల్లా విద్యా శాఖాధికారికి,మరియు మండల విద్యా శాఖాధికారికి, పిర్యాదు చేసియున్నారు. విజయనగరం జిల్లా ఉప విద్యాశాఖాధికారి కె.వి.రమణ,జామి మండలం విద్యా శాఖాధికారి విచారణ నిమిత్తం లంకవానిపాలెం గ్రామానికి బుధవారం వచ్చియున్నారు. విచారణ చేస్తున్న అధికారులకు ఆదిలోనే ఆటంకం ఎదురయ్యింది. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణకు వచ్చిన అధికారులను ఉపాధ్యాయునికి సంభందించిన బంధువులు విద్యాశాఖకు,దేవాదాయ శాఖకు సంబంధం ఏమిటని,మీరు పాఠశాలలో తేల్చుకోండి గ్రామానికి ఎందుకు వస్తారు అని దురుసుగా ప్రవర్తించారు. అధికారుల ముందు ఉపాధ్యాయుడు అరాచకాలను బట్టబయలు చేస్తున్న గ్రామ ప్రజలపై, సమస్యను ఎదుర్కొంటున్న ముసలివారిపై ఉపాధ్యాయుని యొక్క కుటుంబ సభ్యులు దురుసుగా ప్రవర్తించి దూషణలకు పాల్పడ్డారు. సదరు ఉపాధ్యాయుడు చేసిన పిర్యాదులు సంభందించి, అతడు గ్రామానికి చెందిన సుమారు దేవాదాయ శాఖ, కోర్టులో వున్న 96 సెంట్ల.



# విచ్చలవిడిగా గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు

దుంబ్రిగుడ, జనవరి 8 మేజర్ న్యూస్:– గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/70 భూ బదలాయింపు చట్టాన్ని ధిక్కరిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో గిరిజనేతరులు విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారు. మండలంలోని అరుకు, కురిడి, కించుమండ పంచాయతీ కేంద్రాల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు అక్రమంగా శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారు. చట్టానికి వ్యతిరేకంగా






శాశ్వత గృహాలతోపాటు భవంతులను నిర్మిస్తున్నారు. ఆయా పంచాయతీ కేంద్రాల్లో పరదాల చాటున అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానిక గ్రామస్తులు ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోకుండా నిర్మాణాలు సాగిస్తున్నారు. దీంతో అధికారుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన సంబంధిత రెవెన్యూ యంత్రాంగం స్పందించి గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపి నిలుపుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక ఆర్ఐ రామును వివరణ కోరగా కురిడిలో జరుతుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయడం జరిగిందని, కించుమండ, అరుకులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టి గిరిజనేతరులపై శాఖ పరమైన చర్యలు తీసుకంటామని ఆయన తెలిపారు.

# అభివృద్ధి బాటలో గంగాదేవి పేట గ్రామం

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 8 :మండలంలో మూలపేట పంచాయితీ గంగాదేవి పేట గ్రామంలో బుధవారం 104 సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవసరము అయిన వారందరికీ బీపీ మరియు షుగరు చెక్ చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. మూలపేట పంచాయతీ ఉప సర్పంచ్ మొల్లేటి దేవిచంద్ర సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ యామిని,ఏ ఎన్ ఎం రమణి,ఆశా వర్కర్ ఈశ్వరమ్మ ,అంగన్వాడీ టీచర్ లత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ దేవిచంద్ర మాట్లాడుతూ సర్పంచ్ బి శెట్టి గంగప్పలనాయుడు ఆదేశాల మేరకు గ్రామంలో మొన్న కురిసిన వర్షాలకు రోడ్డులో ఉన్న తుప్పలు కొట్టించి గడ్డి మందు చెల్లించడం జరిగిందని అలాగే దోమల నివారణ కొరకు దోమల మందు చెల్లించడం జరిగిందని అదే విధంగా గ్రామంలో ఎటువంటి పారిశుధ్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,సంక్రాంతి సందర్భంగా పోయిన వీధి లైట్లు స్థానంలో క్రొత్త వీధిలైట్లు వేయిస్తున్నామని ఆమె తెలిపారు అదేవిధంగా జలజీవన్ మిషన్ లో భాగంగా మన గంగాదేవి పేట గ్రామానికి 20వేల లిటర్ల ట్యాంకను నిర్మించి పూర్తి చేయించడం జరిగింది. ఇంటింటికి కొళాయి పైపులైను పనులులైను కూడా సుమారు 80% పూర్తయింది. త్వరలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఎంపీ సీఎం రమేష్ చేతుల మీదుగా ప్రారంభించి ప్రజలకు అందిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, మొల్లేటి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.





# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలరావు నాయుడు వెల్లడి

## ఉదయం 9నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు సరఫరా నిలుపుదల

గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె గోపాలరావునాయుడు ఆదేశాల మేరకు గరుగుబిల్లి మండల కేంద్రం లోని 33 కెవి లైన్ విద్యుత్ సబ్ స్టేషన్ షన్ పరిధిలోని ఉల్లిభద్ర, సీతారాంపురం , కొంకడివరం, తది తర గ్రామాల పరిధిలో నిర్వహణ పనులు కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నారు. ఈమేరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పైగ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయను న్నారు. ఆయా గ్రామాల పరిధిలో పలుచోట్ల వాలి పోయిన విద్యుత్తు స్తంభాలను సరి చేయడంతో పాటు, విద్యుత్తు సరఫరా చేస్తున్న విద్యుత్తు లైన్ లకు ఆనుకుని ఉన్న చెట్లు కొమ్మలను తొలగించడం జరుగు తుందన్నారు. అదేవిధంగా నాగూరు, కుదమ, విద్యుత్తు సబ్స్టేషన్ పరిధి లో ఆయా గ్రామాలలో నిర్వహణ పనులు చేపడుతున్నప్పటికి ప్రత్యామ్నాయంగా వీరఘట్టం ఫీడర్ నుంచి ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంద న్నారు.నిర్వహణ పనులు కారణం గా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియో గదారులు ఈవిషయ%శీ%ను గమనిం చాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాస నాయుడు తెలిపారు.



# కీర్తిశేషులు బండారు లక్ష్మణ పాత్రుడు గ్రామానికి అందించిన సేవలు అమోఘం

## - విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కే కోటపాడు, జనవరి 8 (మేజర్ న్యూస్): తక్కువ వయసులోనే ప్రజల మనసుల్లో స్థానం సంపాదించి తనకు అత్యంత ఆప్తుడిగా మారిన బండారు లక్ష్మణరావు అందించిన సేవలను గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కొనియాడారు. మండలంలోని గొందుపాలెం గ్రామంలో ప్రస్తుత సర్పంచ్ బండారు కనకమల్లేశ్వరి భర్త బండారు లక్ష్మణ్ పాత్రుడు వర్ధంతి బుధవారం జరిగింది. అనంతరం లక్ష్మణ పాత్రుడు కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, మాజీ వైస్ ఎంపీపీ బండారు మంగపతి, జూరెడ్డి రాము, కసిరెడ్డి అప్పలనాయుడు వంటాకు శ్రీను, పూడి నారాయణమూర్తి ,డోకల నరసింహమూర్తి, దొగ్గ ఉమాశంకర్, బండారు దేముడు బాబు, కన్నూరు సూర్యనారాయణ, దొగ్గ అచ్చం నాయుడు, సబ్బవరపు రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో జస్వంత్ పాత్ర ప్రతిభ



పలాస జనవరి 8 మేజర్ న్యూస్: సదరన్ ఇండియా ఫెస్ట్ 2024 – 25 విద్యా సంవత్సరానికి గాను స్కబ్ మరియు సమగ్ర శిక్ష ఏపీ ఆధ్వర్యంలో మంగళవారం,బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జస్వంత్ పాత్రో ప్రతిభ కనబరిచారు. ఈయనకు గైడ్ టీచర్ జనగ.షణ్ముఖరావు ఆధ్వర్యంలో ప్రదర్శించిన రీజనరేటివ్ బ్రేకింగ్ సిస్టం ప్రాజెక్టుకు వ్యక్తిగత విభాగంలో రాష్ట్రస్థాయిలో గెలుపొందాడు. విజేతకు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు ఐఏఎస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్ లో గెలుపొందిన విద్యార్థి జస్వంత్ పాత్రో మరియు గైడ్ టీచర్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి దాశరధి,పాఠశాల యాజమాన్య కమిటీ తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# 6 వేల లీటర్ల నాటుసార పులుపు ధ్వంసం

## నాటు సార తయారీ స్థావరాలపై నర్సీపట్నం పోలీసులు ముమ్మర దాడులు



నర్సీపట్నం జనవరి 8 మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, నమ్మకం అయిన పక్కా సమాచారము తో, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ .రేవతమ్మా ఆధ్వర్యంలో నర్సీపట్నం పోలీస్ స్టేషన్ ఎస్సై పి.రాజారావు మరియు సిబ్బంది బుధవారం నర్సీపట్నం మండలం ధర్మాసాగరం గ్రామ శివారులో నాటు సారా తయారీకి సంబంధించిన స్థావరాలపై నమ్మకమైన సమాచారంతో నర్సీపట్నం సీఐ ఎస్ఐ సిబ్బంది తో కలిసి మెరుపు దాడి చేయగా నాటు సారా తయారీకి ఉపయోగించే పులుపు సుమారు 6000 లీటర్ల నాటు సారా పులుపు ను ధ్వంసం చేయడం జరిగినది జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు అదేవిధంగా నాటు సార తయారీకి ఉపయోగించే సామగ్రిని కూడా ధ్వంసం చేయడం జరిగింది అన్నారు. ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా ఎక్కడైనా నాటుసార తయారీ గాని అమ్మకాలుగాని అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగినట్లుగా అయితే పోలీస్ వారికి సమాచారం ను సర్కిల్ ఇన్స్పెక్టర్ 9490619497, సబ్ ఇన్స్పెక్టర్ రూరల్ వారికి 9490619496 ఫోన్ నంబర్స్ కాల్ చేయడం ద్వారా తెలపవలసిందిగా కోరుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఎవరు అయిన, నాటు సార తయారీ చేసిన, అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలపై అవగాహన అవసరం

## సిడిపిఓ నాగమణి

దత్తిరాజేరు( మేజర్ న్యూస్): బాల్య వివాహాలు చేయడం వలన జరిగే అనర్థాలపై అవగాహన పెంచుకొని వాటిని అరికట్టాలని ఐసిడిఎస్ గజపతినగరం శాఖ సిడిపిఓ ,పి. నాగమణి అన్నారు. మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం బాల్యవివాహాల నిర్మూలనపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తొలిత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన అనంతరం సిడిపివో మాట్లాడారు. యువతకు 18 సంవత్సరాలు, యువకులకు 21 సంవత్సరాలు లోపు వివాహం చేస్తే బాల్య వివాహం కింద పరిగణించవచ్చు అన్నారు. 18 సంవత్సరాలులోపు వివాహాలు చేయడం వారిదయనందిన జీవితంలో అసమాన ప్రభావం



చూపుతోందన్నారు. బాల్య వివాహాలు జరగడం ద్వారా ముఖ్యంగా ఆడపిల్లలు, శారీరకంగానూ, మానసికంగానూ, ఆర్థికంగానూ అనేక సమస్యలను ఎదుర్కొంటార ని వైద్యాధికారి ఆనంద్ కుమార్ తెలిపారు. బాలికలు గర్భం దాల్చే సన్నద్ధత లేకపోవడం వలన పుట్ట బోయే బిడ్డకు, తల్లికి ప్రాణహాని ఉంటుందన్నారు. వివాహాలను పెళ్లిచూపులు , పెళ్లి సమయంలో, నిలుపుదల చేయవచ్చుని అన్నారు. కావున ప్రతి ఒక్కరు మీ మీ గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఆనంద్ కుమార్, ఏపీ ఆర్ డి ఓ, అంగన్వాడి సూపర్వైజర్స్, ఏఎన్ఎం లు అంగన్వాడి కార్యకర్తలు, మహిళా పోలీసులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేమునిగుమ్మంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పూర్తి

## ఉత్తర ద్వారంలో దర్శనం మీవ్వనున్న అయోధ్య బాలరాముడు



అనకాపల్లి, జనవరి 8, మేజర్ న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూటమి నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, సకలా గోవిందరావు, దూలం గోపి సంయుక్తంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు, సకలా గోవిందరావు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచినటువంటి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకూడదనే ఉద్దేశంతో శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలతో అలాగే మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ సూచనలతో ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. కార్య నిర్వహణాదికారి టి రాజ సులోచన మాట్లాడుతూ గురువారం రాత్రి తెల్లవారితే శుక్రవారం అనగా రెండు గంటల 30 నిమిషాలకు స్వామివారి సుప్రభాత సేవ నిత్యార్చన అనంతరం ఉత్తర ద్వార దర్శనం గుండా అయోధ్య బాలరాముడు దర్శనం జరుగుతుందని తెలిపారు, ఈ సమావేశంలో దేవాలయ ప్రధాన అర్చకులు పులఖండం గిరిబాబు, పులకండం ప్రసాద్ బాబు, జగన్నాథ స్వామి దేవస్థానం చైర్మన్ దాడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పరవాడ సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం

పరవాడ, జనవరి8, మేజర్ న్యూస్: స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు 8 ఎంబీ ఏ పి టి ఆర్ కొత్తగా ఏర్పాటు చేస్తున్నందున గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరవాడ సబ్ స్టేషన్ పరిధిలో గల పరవాడ ,వెన్నెల పాలెం, బొద్దపు వానిపాలెం, రావాడ ,భరణికం, స్వయంభువరం, గొర్లివానిపాలెం, పీఎస్ బోనంగి, గొల్లల పాలెం ,కలపాక ,ఈపీ బోనంగి ,దేశపాత్రుని వానిపాలెం తదితరచోట్ల గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నందున వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# నక్కపల్లిలో నిర్మించనున్న బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోడీ

అనకాపల్లి ప్రతినిధి,జనవరి 8, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన బహిరంగ సభ వేదిక నుండి అచ్చుతాపురం మండలం పూడిమడకలో నిర్మించనున్న అత్యాధునిక ఎన్ టి పి సి గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు మరియు నక్కపల్లిలో నిర్మించనున్న బల్క్ డ్రగ్ పార్క్‌కు బుధవారం శంకుస్థాపన చేసారు. విశాఖపట్నం నుండి వర్చువల్ గా జరిగిన బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపనకార్యక్రమాన్ని నక్కపల్లి మండలం రాజయ్యపేట లో ఏర్పాటుచేసిన వేదిక వద్ద ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమం నకు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి హాజరయ్యారు. నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి వి వి రమణ ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ హైస్కూల్ పెదబోదిగెల్లం, ఎ పి సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాల నక్కపల్లి, కె జి బి వి స్కూల్ నక్కపల్లి, జెడ్ పి బాలికల హైస్కూల్ నక్కపల్లి విద్యార్థిని, విద్యార్థులు శాంస్కృతిక ప్రదర్శన లు చేశారు. పూడిమడక నక్కపల్లి మండలంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాలలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రాంతం అభివృద్ధికి ఎండీఏ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందించారు.

# 1200 లీటర్లు బెల్లం ఉట ధ్వంసం

## సార, కల్లు విక్రయ దారులు పై పిడీ యాక్ట్ నమోదు.. ఎక్సైజ్ సిఐ జనార్ధన్

మెంటాడ, జనవరి08 మేజర్ న్యూస్ : మెంటాడ మండల సరిహద్దులోని అరకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రొంపిల్లి, నెల్లిగుడ్డి,కోటపర్తివలస, చొట్టొడివలస, రాబ తదితర గ్రామాలలో బుధవారం అంతరజిల్లా ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. కోటపర్తవలస గ్రామం కొండ శిఖర ప్రాంతంలో నాటుసారా తయారీకి వినియోగించే సుమారు 1200 లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను గుర్తించి ధ్వంసం చేశారు.మూల మూలన దాచివుంచిన బెల్లపు ఊటను వేతికిమరీ కనుగొన్నారు.కొండశిఖరంలో సారా తయారీ జరుగుతుందని అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు మూకుమ్మడి దాడులు చేశారు. అధికారుల రాకను గమనించిన సారా తయారీ దారులు పరారయ్యారు.ఈ సందర్భంగా సమీప గ్రామాల్లో నున్న సారా, కల్లు తయారీ,అమ్మకం దారులకు అవగాహన






కల్పించారు.వాటివ్వినియోగంవలన కలిగే ఆరోగ్య సమస్యలు వివరించారు.క్రయ,విక్రయాలు జరిపితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు.కేసుల్లో ఇరుకుంటే కలిగే నష్టాలు వివరించారు.ఈ దాడుల్లో గజపతినగరం సీఐ జె. జనార్ధనారావు, ఎస్ ఐ పి. నరేంద్ర కుమార్,అరకు సీఐ ఎ. సంతోష్, ఎస్ ఐ రమేష్, అరకు మొబైల్ సీఐ శ్రీధర్, విజయనగరం డీటీఎఫ్ ఎస్ఐ గంగాధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో సమష్టి కృషి చేయాలి




పార్వతీపురం, జనవరి 8, మేజర్ న్యూస్ :జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేవిధంగా అధికారులు సమన్వయంతో సమష్టి కృషి చేయాలని అరకు పార్లమెంట్ సభ్యురాలు తనూజా రాణి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధికి చేపడుతున్న చర్యలు, వివిధ శాఖల ప్రగతిపై అధికారులతో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిషా కమిటీ)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న అభివృద్ధి పనులను సమన్వయంతో సమష్టిగా పనిచేసి లక్ష్యాలను సాధించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో మంచి ఆరోగ్యం, నాణ్యమైన విద్య అందేవిధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భిణీ మహిళలు, చిన్నారులలో ఎనీమియా లోపాన్ని అధిగమించేందుకు గ్రామాల్లో ఏ ఎన్ ఎమ్, ఆశ వర్కర్లను పంపించి రక్తహీనతతో బాధపడుతున్న వారిని దత్తత తీసుకొని పర్యవేక్షిస్తున్నామని, ప్రతి 15 రోజులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,ఎస్. భాస్కర రావు వివరించారు. మెరుగైన చర్యలు చేపట్టడం వలన రక్త హీనత బాధితుల సంఖ్య తగ్గుముఖం పడుతుందని, భవిష్యత్తులో సికిల్ సెల్ కేసులు వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్) కుసుం పథకంలో భాగంగా సౌర విద్యుత్, వ్యవసాయం యొక్క ప్రయోజనాలు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే పి ఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన క్రింద రూఫ్ సోలార్ విద్యుత్ ప్రజలకు మరింత చేరేలా కృషిచేయాలని, తద్వారా ప్రజలకు విద్యుత్ భారం తగ్గుతుందని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

# ప్రత్యేక తరగతులు తరగతులను పర్యవేక్షణ

## డీఈవో నల్ల తిరుపతి నాయుడు

సీతానగరం, జనవరి 8 మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను డీఈవో నల్ల తిరుపతి నాయుడు బుధవారం పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థితోను ముఖాముఖి మాట్లాడి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏ విధంగా సిద్ధపడుతున్నారని అడిగారు అదే సమయంలో విద్యార్థి తన చదువు పట్ల కేటాయించే సమయాన్ని సూచించారు విద్యార్థులు




చదువుతోపాటు మొక్కలను పెంపకం చేయాలన్నారు ప్రతి విద్యార్థి తమ నోట్బుక్లను క్షుణ్ణంగా రాసుకోవాలన్నారు అనంతరము ఆరో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకు నోట్బుక్లను పరిశీలించారు వివిధ సభ్యులపై ప్రశ్నలు సమాధానాలను అడిగి తెలుసుకున్నారు మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు జి సూర్యదేముడు ఎం వెంకటరమణ ప్రధానోపాధ్యాయులు ఇ. ప్రసన్న లక్ష్మి.ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందువులు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు

## కళాశాల ప్రిన్సిపాల్ జె. వెంకటలక్ష్మి



పలాస జనవరి 8 మేజర్ న్యూస్: హిందువులు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు అని పలాస ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జె.వెంకటలక్ష్మి అన్నారు. కళాశాల ప్రాంగణంలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా భోగి మంటలు వేసి సంక్రాంతి చక్ర పొంగలి తయారుచేసి విద్యార్థిని విద్యార్థులకు పంచిపెట్టారు. రంగురంగుల గాలి పటాలను విద్యార్థులు ఎగరవేశారు. విద్యార్థిని విద్యార్థులకు రంగవల్లిక ల పోటీలు నిర్వహించారు.ఎంతో ఉత్సాహంగా ప్రదర్శిస్తూ రంగురంగుల అందమైన ముగ్గులను వేసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను పొందారు. విద్యార్థులు వేసిన రంగవల్లికలు ఆహుతులను అలరించాయి.కళాశాలలోని మహిళా



సాధికారిక విభాగం ఐక్యూ ఏసీ విభాగం పర్యవేక్షణలో నృత్య పోటీలు.నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె వెంకటలక్ష్మి మాట్లాడుతూ భారతీయత అంటేనే సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని వివరించారు. ఈ పండుగల ఆచారాలు కొన్ని వందల ఏళ్ళుగా ఒక తరం నుండి మరొక తరానికి అనువర్తితమవుతుంటాయని సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి చివరగా విద్యార్థుల కేరింతలు నృత్యాలతో శోభాయమానంగా జరిగింది. భోగిమంటలు రంగవల్లులు చూపరులను విశేషంగా అలరించాయి.విద్యార్థులు అధ్యాపకులు సాంప్రదాయ వస్త్రాదరణ ఆహుతులను ఆకట్టుకుంది.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి రావు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ వెంకటరమణ మహిళా సాధికారిక విభాగ అధ్యాపకులు, కళాశాలకు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# అపరాల పంటలపై రైతులు జాగ్రత్తలు పాటించాలి

## ఏవో ఎస్ అవినాష్

సీతానగరం , జనవరి 8 మేజర్ న్యూస్: అపరాల పంటలపై జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినీష్ అన్నారు మండలంలోని వెన్నెల పుచ్చంపేట గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో



పొలంపులుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినుమలు పెసలు పంట దిశలోనే జాగ్రత్తలు పాటించాలని ఈ దశలోనే కలుపు మొక్కలు ఎక్కువగా ఉండి మొక్కలు ఎదుగుదలకు ఆటంకం అవుతాయన్నారు దీనిపై కలుపు నివారణకు 19 19 19 మల్టీకే ఒక కేజీ చొప్పున పిచికారీ చేసుకోవాలన్నారు దీనివలన పురుగులు మొదలగు వాటిని వివరిస్తాయన్నారు వాతావరణం వస్తున్న మార్పులకు అనుగుణంగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ జగదీష్ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఎన్.టి.పి.సి. గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్ట్‌కి
# వర్చువల్‌గా శంకుస్థాపన ప్రధాన మంత్రి





అనకాపల్లి ప్రతినిధి, జనవరి 08, మేజర్ న్యూస్: న్.టి.పి.సి.మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క పునరుత్పాదక శాఖలు సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఎన్.టి.పి.సి. గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్ట్‌కి బుధవారం విశాఖపట్నం ఆంధ్ర విశ్వావిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానం ప్రజా వేదిక సభ నుంచి రిమోట్ నొక్కి వర్చ్యువల్ గా శంకుస్థాపన చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. ప్రాజెక్ట్ ముఖ్యంశాలు ఐ ఎన్ జి ఈ ఎల్ మరియు న్యూ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఏపీలిమిటెడ్. (ఎన్ఆర్ఈడిపి) ఇప్పటికే 20 జి డబ్ల్యు ఆర్ ఈ ప్రాజెక్ట్‌లు, 1500 టిడిపి గ్రీన్ హైడ్రోజన్ మరియు 7500 టిడిపి గ్రీన్ హైడ్రోజన్ డెరివేటివ్‌ల (గ్రీన్ మిథనాల్, గ్రీన్ యూరియా మరియు సస్టైనబుల్ ఏవియేషన్‌తో సహా) అభివృద్ధి కోసం జె వి ఒప్పందంపై సంతకం చేశాయి. ఇది భారతదేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్‌లో ఉత్పత్తి సౌకర్యాలు చేపట్టడం లో ఒకటిగా మారింది. ఈ ప్రాజెక్ట్ సుమారుగా రాష్ట్రానికి 1,85,000 కోట్ల రూపాయల పెట్టుబడి తీసుకువస్తుందని, మరియు భారీ ఉపాధి అవకాశాలను అందిస్తుందని అంచనా, అదే సమయంలో 2030 నాటికి భారతదేశం యొక్క నాన్-ఫాసిల్ ఎనర్జీ కెపాసిటీ లక్ష్యమైన 500 జి డబ్ల్యు సాధించడంలో గణనీయంగా దోహదపడు తుంది. అంతేకాకుండా, ఎన్టిపిసి కంపెనీ రాజస్థాన్ రాష్ట్రంలో 25 జి డబ్ల్యు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధి కోసం రాజస్థాన్ ప్రభుత్వంతో ఇదే విధమైన అవగాహన ఒప్పందంపై కూడా సంతకం చేశారు. ఈ వర్చ్యువల్ కార్యక్రమానికి ఆచూతపురం పూడిమడక ఎన్ టి పి సి దగ్గర ఎన్ టి పి సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభవేదిక నుంచి ప్రత్యక్ష ప్రసారం ధ్వర తిలకించిన తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానంద రావు, అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయుషా, ఎన్ టి పి సి జనరల్ మేనేజర్ పి కె జాన, ఆర్.ఆర్. పరిడా చీఫ్ జనరల్ మేనేజర్, రాష్ట్ర రోడ్ల భవనాల కార్పొరేషన్ చైర్మన్ పి నాగేశ్వరావు, పెద్ద ఎత్తున ఎన్ టి పి సి ఉద్యోగులు, టి డి పి, జనసేన, బి జె పి. జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



